TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## ఎన్నికల కోడ్ తో సంచులు పోయే .....




తొవ్వ ,అక్టోబర్ 30:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తరువాత రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. గత 5 నెలలుగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా సన్న బియ్యాన్ని ప్రభుత్వమే సంచుల్లో ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6కిలోలు అందిస్తున్నారు. ఇక నుంచి బియ్యంతో పాటు చేతి సంచులను కూడా ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడదలతో : ఈ మేరకు కార్డుల సంఖ్యకు అనుగుణంగా సంచులను ఆయా జిల్లా కేంద్రాలకు వీటిని పంపిణీ చేసింది. దీనికోసం అక్టోబరు నెల బియ్యం పంపిణీ నుంచి ఈ సంచులు కార్డుదారులకు అందజేయాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడదల కావడంతో అధికారులు ఈ సంచి పంపిణీని వాయిదా వేశారు.

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక :355 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/- 03-10-2025.

# కొండారెడ్డి పల్లిలో ఘనంగా దసరా వేడుకలు ..









## ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు ....

తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 02:
ప్రజా సంక్షేమమే ముఖ్య కర్తవ్యమని దసరా పండుగను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లాలోని స్వగ్రామం కొండారెడ్డిపల్లి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి గజమాల వేసి పూలవర్షం కురిపించారు. కొండారెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటికి చేరుకున్నారు. శమీ పూజ, దసరా ఉత్సవాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలినడకన గ్రామస్థులతో కలిసి వెళ్లి జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.రేవంత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆయుధ పూజ : అంతకు ముందు విజయదశమి పర్వదినం సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శుభ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన ఆయుధ పూజలో పాల్గొన్నారు. పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని సీఎం ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్? రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా జరుపుకుంటామని తెలిపారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు దసరా పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. అప్రతిహత విజయాలతో రాష్ట్రం అభివృద్ధి సాధించాలని దుర్గమ్మను ప్రార్థిస్తున్నానని అన్నారు.

## ఘనంగా మైసూర్ లో దసరా వేడుకలు




తొవ్వ ,డెస్క్ అక్టోబర్ 02:
కర్ణాటకలోని మైసూరు? రాజకోటలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు జంబూ సవారీతో గురువారంతో ముగిశాయి. గజరాజు (అభిమన్యు) మీద స్వర్ణ అంబారీ ఉంచి అందులో చాముండేశ్వరీ దేవి విగ్రహాన్ని ఊరేగించారు. స్వర్ణ అంబారీ కట్టిన ఏనుగుతోపాటు మొత్తం మరిన్ని గజరాజులు కూడా వేడుకల్లో పాల్గొన్నాయి. ఇంతకు ముందు సీఎం సిద్ధరామయ్య ప్రముఖులతో కలిసి జంబూ సవారీని పూలజల్లుతో ప్రారంభించారు.ఈ రోజు ఉదయం మైసూరులో వజ్రముష్టి కళ, ఆయుధ పూజలు నిర్వహించారు. శుభ ధనుర్ లగ్న సమయంలో, కోటే ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో నంది జెండాను పూజించారు. ఆ తరువాత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించారు. ఈ ఊరేగింపులో ఏనుగులు, నౌపత్?, సలానాతో పాటు, 100కి పైగా కళాకారుల బృందాలు, ఆశ్విక దళం, పోలీసు బ్యాండ్? పాల్గొన్నాయి.



## మహాత్ముడి మార్గంలోనే.. దేశం ముందుకు




తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 10:
మహాత్ముడి మార్గం. లోనే దేశం ముందుకు సాగుతుందని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీకి మోడీ నివాళులర్పించారు. ఉదయం ఢిల్లీలోని గాంధీజీ స్మారకం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. అయితే, అంతకు ముందు సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ఎక్స్' వేదికగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన కృషిని కొనియాడుతూ ట్వీట్ చేశారు. ధై ర్యం, నిరాడంబరతతో మా ర్పును సాధించుకోవచ్చని ఆయన నిరూపించారని పే ర్కొన్నారు. ప్రజలకు సేవ చేయ డం, ఇతరులపై కరుణతో ఉండ టమే మన సా ధికారికతకు శక్తిమంతమై న సాధనాలు అని విశ్వ సించి వ్యక్తి గాంధీజీ అని అన్నారు. వికసిత్ భారతన్ను నిర్మించడం కోసం మేం ఆ యన మార్గాన్ని అనుసరి నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. స్తూనే ఉంటామని ప్రధాని తెలిపారు



## పండుగ నాడు ... గడి బోసిపోయింది

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతితో తుంగతుర్తిలో విషాద ఛాయలు

**తొవ్వ , అక్టోబర్ ,10:**
తెలంగాణ వ్యాప్తంగా దసరా పండుగ సంబురాలు ఉత్సాహంగా సాగుతుంటే... తుంగతుర్తి లో అంతా మూగబోయింది . మాజీ మంత్రి, తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతితో దసరా ఆగిపోయింది. అక్కడి నుండి సాంప్రదాయ ప్రకారం వచ్చే దసరా ఆనవాళ్లు ఆగిపోయాయి. తుంగతుర్తి మండల కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసం గడి మైసమ్మ నుండి దశాబ్దాల కాలంగా దసరాను సాయంత్రం 4 గంటలకు ఆనవాయితీగా ప్రారంభిస్తారు.ఆ తర్వాత శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవస్థానం నందు జమ్మి పూజ నిర్వహిస్తారు. అయితే ఆయన మృతితో ఇది ఆగిపోయింది. తొలుత దామోదర్ రెడ్డి నివాసంలో సొరకాయ నరకడంతో పాటు తలంబ్రాల బియ్యంతో రామాలయం వద్ద జరిగే జమ్మి పూజతో దసరా వేడుకలు ఘనంగా కొనసాగుతాయి. కాగా, సాంప్రదాయం ప్రకారం ఇవాళ గడి నుండి దసరా వేడుకలు ప్రారంభించేం దుకు ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే ఆయన మరణ వార్తతో అంతా అయిపోయింది. ఇదీలా ఉండగా మాజీ శాసనసభ్యుడు రాంరెడ్డి దామోదర్రెడ్డి మరణ వార్త జీర్ణించుకోలేని చాలామంది. అభిమానులు విషాద వందనలతో పండుగకు దూరమయ్యారు. బోసి బోయిన గడి ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు దామోదర్ రెడ్డి తుంగతుర్తి ప్రాంతంలో ఉన్న రోజుల్లో ఆయన నివాసం గాడి బాగా జరిగింది రిజర్వేషన్ ప్రకారం సూర్యాపేటకు ఆయన వెళ్లినప్పటికీ అప్పుడప్పుడు తుంగతుర్తికి వచ్చిపోతుండేవారు. ఆ సమయంలో కూడా దామోదర్ రెడ్డిని కలుసుకోవడానికి క్యాడర్ పెద్ద సంఖ్యలో వచ్చేది. అయితే గత కొంతకాలంగా అ నా రో గ్య ం తో తుంగతుర్తిలో సేద తీరుతున్న సమయంలో కూడా పరామర్శల నిమిత్తం వచ్చే జన రద్దీతో గడి ఉండేది. చివరికి ఆయన మృతితో గడి బోసిపోయి కనిపిస్తోంది.



# స్వాతాంత్రోద్యమంలో మహత్మగాంధీ సేవలకు గుర్తింపుగా వేడుకలు: ఎమ్మెల్యే నాయిని.

### భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పించిన ఎంపి. ఎమ్మెల్యేలు..

**.తొవ్వ ,హనంకొండ ,అక్టోబర్ 02:**
స్వాతాంత్రోద్యమంలో మహత్మగాంధీ సేవలకు గుర్తింపుగా వేడుకలుజరుగుతాయని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిగారితో పాటు పార్లమెంటు సభ్యులు కడియం కావ్య గారు,స్టెషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిగారు,వర్ధన్న పేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు గారు, కుడా చైర్మేన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి లు పాల్గొని జాతిపిత మహాత్మ గాంధీ జయంతి ,భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు ,.ఈ సంధర్బంగ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు..అహింస





శాసనోల్లంఘన తత్వశాస్త్రం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమాలకు ప్రేరణనిచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ అని శాంతి,న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత ఆయనను మానవత్వానికి చిహ్నంగా చేసిందని అన్నారు.అలాగె గౌరవ లాల్ బహదూర్ శాస్త్రీ గారు మన భారత దేశ రెండవ ప్రధాని,అయనది స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర అని మహాత్మగాంధీ ప్రభావం వల్ల లాల్ బహదూర్ శాస్త్రిగారు స్వాతంత్రోద్యమంలొ గాంధీగారికి అనుచరుడిగా మారారని అన్నారు,కాంగ్రెస్ పార్టిలో అయన సేవలు మరవలేనివన్నారు ఆ తర్వాత పశ్చిమ నియొజకవర్గంలోని గాంధీనగర్ కూడలిలో ఉన్నా మాత్మడి విగ్రాహానికి పూలమావేసి ఘనంగ నివాళు లరించారు.

## విశ్వబ్రాహ్మణ స్వామి దేవాలయంలో ఘనంగా జమ్మి పూజలు



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 02:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ స్వామి దేవాలయంలో విశ్వ బ్రాహ్మణ కుటుంబలీకులు దేవాలయంలో దసరా పండుగ, విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి కొబ్బరికాయ కొట్టి దశావతర అమ్మ వారిని దర్శించారు. అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని అన్నారు. నిర్వాహకులు, అతిథులు పండుగ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శమీపూజ ఘనంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొవ్వ ,పెద్దవంగరా ప్రతినిధి ,అక్టోబర్ 02:**
కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను వంచించిందని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు , ఈ సందర్భంగా పెద్దవంగరా మండల కేంద్రంలోని కార్యకర్తలు మండల నేతలతో కలిసి కాంగ్రెస్ మోసం పై బాకీ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతు మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నేతలు గ్రామపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు ,



## అంగరంగ వైభవంగా 11 రోజు రాజరాజేశ్వరి దేవి అలంకరణ.......

### ఘనంగా పోచమ్మ గుడిలో జమ్మి పూజ....




నర్సంపేట, అక్టోబర్ 02, తొవ్వ న్యూస్:
నర్సంపేట 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.11 రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయిఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మౌనిక-రాంబాబు,కొలువుల వెంకటేశ్వర్లు-పద్మ,ఆరేపల్లి వైడూర్యం-బాబు,బోళ్ల సుమలత- అశోక్, చెన్నారపు నీరజ-మహేందర్,తవటం వెన్నెల-నిశాంత్ ,ఆరపెల్లి అంజలి-ప్రుధ్వి, కోళ్ల పద్మ- సంపత్, గద్దె శ్రీనివాస్బికోటేశ్వరి, హనుమకొండ సంజీవ-మరియా, లక్క శ్రీకాంత్బిమౌనిక, జేశెట్టి సౌందర్య నాగరాజు,మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా -బిక్షపతి గొడిశాల లత- కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్బిత్రివేణి, రాళ్లబండి సరోజ, కందిమల్ల ప్రవీణ,దేవండ్ల అంజమ్మ- అశోక్, వంగాల కరుణ- గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతబిరమేష్, ఆవుల విజయ,లక్క శ్రీలత- రాజు, రణం రజితబిశ్రీనివాస,గ్రీష్మ-మహేష్, ఆవుల రమాదేవి,ఎడ్ల

## గాంధీ జయంతి నాడు బెల్టషాపుల హవా

### బీర్ ,మందు సీసాలపై 100/- పైగా ఎక్కువ వసూలు ...

### పట్టించుకోవాల్సిన అధికారులే మామూళ్లకు కక్కుర్తి అంటూ ఆరోపణలు



తొవ్వ ,సెప్టెంబర్ 29:
గాంధీ జయంతి నాడు వైన్ షాపులు మూసివేయడంతో బెల్ట్ షాపులు జోరందుకున్నాయి. నియమాలను తుంగలో తొక్కి, భారీ ధరలతో మద్యం విక్రయిస్తున్నప్పటికీ, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ బెల్ట్ షాపుల వల్ల యువత మద్యానికి బానిసై, నేరాలకు పాల్పడుతున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఎక్సయిజ్ అధికారులు కట్టడి చేయాలనీ వవిజ్ఞప్తి చేస్తున్నారు

తొవ్వ
శుక్రవారం 03-10- 2025
Page 3

# తోరూరు లో ఘనంగా దసరా వేడుకలు


## శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





తొవ్వ ,తోఊరు ,అక్టోబర్ 11:
దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు పట్టణంలోని కృష్ణ మందిరంలో నిర్వహించిన జమ్మి పూజా కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి దంపతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. %-%దసరా పండుగ చెడు పోరాడి మంచిని పెంచిన మేలుకి ప్రతీక అని, జమ్మి చెట్టు పవిత్రతతో కూడినది కాబట్టి శాస్త్రోక్తంగా పూజించడం మన సంప్రదాయంలో ఉన్న గొప్ప ఆచారం అని పేర్కొన్నారు. ఈ పూజ ద్వారా ప్రజల ఇళ్లలో శాంతి, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ, సమాజంలో మంచి విలువలను కాపాడుకోవాలని సూచించారు. సత్యం %-% ధర్మం %-% న్యాయం అనే మార్గంలో నడిచినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, దసరా పండుగ ఆ బాటలో మనకు స్ఫూర్తినిస్తుందని ఎమ్మెల్యే అన్నారు..కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

### ఘనంగా మహబూబాబాద్ లో రావణ వధ



## జాతిపితకు ఎమ్మెల్యే ఘనంగా నివాళులు



తొవ్వ ,పాలకుర్తి ,అక్టోబర్ 09:
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. %-%దేశం స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ గారి పాత్ర అపూర్వమైందని, ఆయన అహింసా సిద్ధాంతం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. సత్యం, అహింస, సహనం అనే విలువలను గాంధీగారు ప్రజలకు బోధించారని, ఆ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో గాంధీ సిద్ధాంతాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని, ప్రజలు పరస్పరం ఐక్యత, సామరస్యం, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధి కోసం గాంధీ తత్త్వాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఎమ్మెల్యే అన్నారు

## మానుకోట జడ్పిటిసి గా అవకాశం కల్పించండి ....

### జిల్లా పార్టీ అధ్యక్షున్ని ,ఎమ్మెల్యే ను కలిసి బెల్లంకొండ వినతి



**తొవ్వ ,మహబూబాబాద్ , అక్టోబర్ 02:**
మానుకోట జడ్పిటిసిగా తనకు అవకాశం కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంబాలపల్లి మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శ్రీనివాస్ , గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి , మహబూబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ మహబూబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ దేవరపు ప్రకాష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ మిటకంటి రాంరెడ్డిలను కలిసి వారికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా తొవ్వ ప్రతినిధి తో మాట్లాడుతూ పార్టీ కి కొన్ని సంవత్సరాలుగా విధేయుడిగా వుంటు పార్టీ ఏ కార్యక్రమాన్నికి పిలుపునిచ్చిన శక్తి వంచనలేకుండా విజయవంతం చేస్తున్నానని అన్నారు ,పార్టీ అధ్యక్షులు తనకు అవకాశం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు ,

# అమ్మాయిలనుమోసం చేస్తున్న నిర్మాతలు

## సినీ ఇండస్ట్రీలో బడా నిర్మాతలది అదే తీరు

## అమ్మాయిని మోసం చేసిన టాలీవుడ్ బడా నిర్మాతలంటు !

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ ఫైర్



సినీ ఇండస్ట్రీలో నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని వస్తున్నా అమ్మాయిలను కొంతమంది బడా పారిశ్రామికవేత్తలు మోసం చేస్తున్నారని తెలంగాణ మహిళా కమి షన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద సినిమా ఇండస్ట్రీలో మహిళలపై జరుగుతున్న వేధింపుల అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె బాధ్యతలు చేప ట్టాక వివిధ వసతి హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అక్కడ అమ్మాయిల సమస్యలను అడిగి తెలు సుకుంటున్నారు. వారి బాధలు విని సిబ్బందిని అక్కడే కడిగి పారేసే వీడియోలు సోషల్ మీడియా లో తరచూ చూస్తున్నాం అలాంటి" నేరెళ్ల "తాజాగా పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లు అమ్మాయిలను చీట్ చేస్తున్నారని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఓ ప్రయివేట్ న్యూస్ ఛానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు పంచుకున్నారు. ఇండస్ట్రీలో వేధింపులకు సంబంధించి కొన్ని కేసులు మాత్రమే మీడియా ముందుకు వస్తున్నాయని కానీ మీడియా ముందుకు రాని కేసులు కూడా చాలానే ఉంటున్నా యన్నారు. పెద్ద పెద్ద ప్రొడ్యూసర్స్ అమ్మాయిలను చీట్ చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. టాలీవుడకు చెందిన చాలా పెద్ద పేరు కలిగిన ఓ నిర్మాత భార్య పిల్లలు ఉన్నప్పటికీ నువ్వే నాపెళ్లానివి అంటూ మరో అమ్మాయిని పెళ్లి చేసుకుని వారితో పిల్లలను కని మోసం చేశాడని నేరెళ్ల శారద ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన పేరు ఇక్కడ చెప్పకూడదు. కానీ, ఆయన చాలా పెద్ద నిర్మాత. ఈ మధ్యనే ఆయన మూవీ ఒకటి చాలా పెద్ద హిట్ అయింది. ఆయన బాధితురాలు తమ వద్దకు న్యాయం కోసం వచ్చారు. దాంతో నిందితుడిని పిలిపించడానికి కమిషన్ నోటీసులు సిద్ధం చేసింది. కానీ, అనూహ్యంగా బాధితురాలు వెనుకడుగు వేశారని చెప్పుకొచ్చారు. ఇలా చాలా సందర్భాల్లో సమస్య రాగానే తమ వద్దకు బాధితులు రావడం ఆ తర్వాత మేము కేసు రిజిస్టర్ చేసుకుని సమయం ఇచ్చాక వెనుకడుగు వేయడం జరుగుతోందన్నారు. మా వద్దకు వచ్చే వారి బాధలు వింటాం. కానీ ఆ తర్వాత సినిమా రంగానికి సంబంధించిన పెద్దలు పిలుచుకుని మాట్లాడుతారా లేక భయపెడతారా? మరేదైనా ఒప్పందం కుదుర్చుతారా? ఏం జరుగు తుందో తెలియదు.బాధితులు మళ్లీ కమిషన్ ముందుకు రావడం లేదన్నారు. ఇలా రెండు లేదా మూడు సిట్టింగ్లు జరిగాక బాధితులు వెనకడుగు వేస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం, ప్రొఫెషన్ భావించి ఇండస్ట్రీకి వచ్చిన మహిళలను అడ్వాంటేజ్ తీసుకోవడం సరికాదని ఈ సందర్భంగా శారద అన్నారు. మహిళలపై వేధింపుల విషయంలో ఇండస్ట్రీని అంతా పిలిచి కొన్ని రూల్స్ పెట్టుకుందామా అనుకుంటే ఇండస్ట్రీ వారు తాము ప్రత్యేక గ్రహానికి చెందిన వారమని భావిస్తున్నారని, తామంతా గ్రహాంతర వాసులమనే ఆలోచనతో ఉన్నారని చెప్పుకొచ్చారు.తమ వద్దకు ఇతరులు రావొద్దంటూ ఒక కవచంలో ఇండస్ట్రీ ఉన్నంత వరకు సామాన్య కుటుంబానికి చెందిన వారు తమ పిల్లలను ఇండస్ట్రీకి పంపాలంటే జంకుతూనే ఉంటారన్నారు. ఇండ స్ట్రీలో మంచివారు లేరు అని నేను అనడం లేదు. కానీ, తల్లిదండ్రుల తమ పిల్లలను ఇతర ప్రొఫెషన్స్ లోకి ఎలా ధైర్యంగా పంపించగలుగుతున్నారో సినిమా ఇండస్ట్రీకి వెళ్తా మంటే కూడా అంతే ధైర్యంతో పంపించే పరిస్థితులు రావాలని నేరెళ్లశారద కోరారు.